క్లుప్తంగా

ఇంద్రవెల్లిలో వర్షం



హీరపూర్‌లో కురుస్తున్న వర్షం

ఇంద్రవెల్లి: మండల కేంద్రంతో పాటు మండలంలోని కేస్లాగూడ, హీరపూర్, ఏమాయికుంటా, ఈశ్వర్‌నగర్, గోండ్‌గూడ, మర్కగూడ గ్రామాల్లో గురువారం వర్షం కురిసింది. వర్షం కురువడంతో చేతికొచ్చిన సోయా పంట తడిసింది. వారం రోజులు విపరీతంగా ఉన్న ఎండలకు ఎండిపోయే దశకు చేరిన పత్తి పంటలకు కురిసిన వర్షం ప్రాణం పోసిందని గ్రామాల రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి కేటాయించాలి



మాట్లాడుతున్న దర్శనాల చంటి

ఎదులాపురం: ఆదిలాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి తనకే కేటాయించాలని కాంగ్రెస్ సీనియర్ నాయకులు దర్శనాల చంటి డిమాండ్ చేశారు. గురువారం జిల్లా కేంద్రంలోని ప్రింట్ మీడియా ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడారు. ఎలాంటి పార్టీ ఫిరాయింపులకు పాల్పడకుండా గత 20 ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీకి సేవలందిస్తున్న, సీనియర్ కార్యకర్త అయినటువంటి తనకు మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి ఇవ్వాలని జిల్లా ఇన్‌చార్జి మంత్రి సీతక్క, ఆదిలాబాద్ అసెంబ్లీ ఇన్‌చార్జ్ కంది శ్రీనివాస్ రెడ్డి, పార్లమెంట్ ఇన్‌చార్జ్ ఆత్రం సుగుణలను కోరారు.

దరఖాస్తుల ఆహ్వానం

ఆదిలాబాద్‌రూరల్: 2024– 25 విద్యా సంవత్సరంలో ఉపకార వేతనాల మంజూరు కోసం ఈ– పాష్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి సునీత కుమారి ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని ఎస్సీ రెన్యూవల్, ఫ్రెష్ విద్యార్థులు దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షుడిగా శంకర్



రావుల శంకర్

బోథ్: తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షుడిగా బోథ్ మండల కేంద్రానికి చెందిన రావుల శంకర్ నియమకమయ్యారు. ఈ మేరకు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర చైర్మన్ చీమ శ్రీనివాస్ గురువారం నియామక పత్రం అందజేశారు. తెలంగాణ ఉద్యమ సమయంలో చురుకుగా పాల్గొన్న రావుల శంకర్‌కు ఈ పదవి వరించింది. ఆయన నియామకం పట్ల తెలంగాణ ఉద్యమకారులు, గ్రామస్తులు శుభాకాంక్షలు తెలిపారు.

'డీఎస్సీలో తప్పుల జాబితా సవరించాలి'

ఆదిలాబాద్‌టౌన్: డీఎస్సీ 2024 ఎంపికలో జరిగిన తప్పిదాలను సవరించాలని పీఆర్టీయూ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కొమ్ము కృష్ణకుమార్, టి.నర్సింహా స్వామిలు పేర్కొన్నారు. గురువారం జిల్లా విద్యశాఖ అధికారి ప్రణీతకు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎంపిక జాబితాలో పలు తప్పిదాలు జరిగాయన్నారు. తప్పులను సవరిస్తూ అర్హులైన అభ్యర్థులకు న్యాయం చేయాలని కోరారు. అదే విధంగా ఇటీవల బదిలీ అయిన ఉపాధ్యాయులను రిలీవ్ చేసిన తర్వాత డీఎస్సీ అభ్యర్థులకు కౌన్సెలింగ్ ద్వారా ఖాళీలు భర్తీ చేయాలని పేర్కొన్నారు. వినతిపత్రం అందజేసిన వారిలో పీఆర్టీయూ నాయకులు తిరుపతి, తదితరులు ఉన్నారు.

అడిషనల్ పీపీకి సన్మానం

ఆదిలాబాద్‌టౌన్: అడిషనల్ పీపీగా బాధ్యతలు స్వీకరించిన మేకల మధుకర్‌ను న్యాయవాద పరిషత్ ఆధ్వర్యంలో సన్మానించారు. గురువారం జిల్లా కోర్టులో ఆవరణలోని బార్ అసోసియేషన్ సంఘ భవనంలో శాలువాతో సత్కరించారు. పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. న్యాయవాద పరిషత్ అధ్యక్ష, కార్యదర్శులు చంద్రమోహన్, ఉమేష్ రావు, న్యాయవాదులు అర్గుల అశోక్, దేవేందర్, సంతోష్, రమేష్, శ్రీకాంత్, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

నూతన ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు

తాంసి: రైతులు వ్యవసాయ బోరుబావులకు గతంలో ఏర్పాటు చేసిన ట్రాన్స్‌ఫార్మర్‌లపై అధికలోడ్ ఉన్న చోట ప్రత్యేక ట్రాన్స్‌ఫార్మలను ఏర్పాటు చేస్తున్నట్లు విద్యుత్‌శాఖ ఏడీ శ్రావణ్ కుమార్ తెలిపారు. గురువారం మండలంలోని గిరిగాం గ్రామంలో 63 కేవీ ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేయించారు. ఏఈ మనోజ్ కుమార్‌తో కలిసి ప్రారంభించారు. విద్యుత్ సమస్యలను తొలగించేందుకు నూతన ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. వారి వెంట ఏఈ మనోజ్, జేఎల్‌ఎం సంజీవ్, సిబ్బంది కిష్టు, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

దుర్గామాతకు ప్రత్యేక పూజలు



నేరడిగొండ: పూజలు చేస్తున్న ఆడే గజేందర్



బోథ్: దుర్గమ్మకు హారతి ఇస్తున్న ఎమ్మెల్యే అనిల్ జాదవ్

బోథ్: మండలంలోని ధన్నూర్(బి), ధన్నూర్ (కె), కుచులాపూర్ గ్రామాల్లోని దుర్గామాత మండపాల వద్ద బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ గురువారం ప్రత్యేక పూజలు చేశారు. దుర్గమ్మకు హారతి ఇచ్చి మొక్కుకున్నారు. రెండేళ్ల క్రితం లడ్డూ కోసం వేసిన డ్రాలో తనకు లడ్డూ వరించిందని గుర్తు చేసుకున్నారు. అనంతరం గ్రామంలో హైమస్ లైట్లు ప్రారంభించారు.
నేరడిగొండ: మండలంలోని తేజాపూర్ గ్రామంలో దుర్గాదేవిని బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి ఆడే గజేందర్, కుమారి గ్రామంలో ఎమ్మెల్యే అనిల్ జాదవ్ దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. హనుమాన్ ఆలయంలో నైవేద్యం సమర్పించారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని మొక్కుఉన్నారు.

వైభవంగా హోమం



బోథ్: హోమంలో పాల్గొన్న భక్తులు

బోథ్ మండల కేంద్రంలోని దుర్గామాత మండపం వద్ద గురువారం హోమం నిర్వహించారు. వేదపండితుల మంత్రోచ్చారణ మధ్య మహిళలు, భక్తులు హోమం కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ జూనియర్ అధ్యాపకుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బలరాం జాదవ్ దుర్గామాతను దర్శించుకున్నారు. – బోథ్

ఘనంగా బోనాలు



బోనాలతో ఆలయానికి వస్తున్న భక్తులు

ఉట్నూర్‌రూరల్: మండలంలోని పాత ఉట్నూర్‌లో శ్రీనవదుర్గ శక్తి మండలి ఆధ్వర్యంలో నవదుర్గ బోనాల ఉత్సవాలను గురువారం ఘనంగా నిర్వహించారు. పాత ఉట్నూర్ నుంచి నవదుర్గ ఆలయం వరకు ప్రత్యేక భజనలు, బోనాలతో ఆలయం వద్దకు చేరుకొని ప్రత్యేక పూజలు చేశారు.

బంగారు భవిష్యత్‌కు బాటలు వేయాలి



యువకులను అభినందిస్తున్న ఎమ్మెల్యే

నేరడిగొండ: సర్కారు బడుల్లో చదివే పేద విద్యార్థుల బంగారు భవిష్యత్‌కు ఉపాధ్యాయులు బాటలు వేయాలని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు. ఇటీవల డీఎస్సీలో ప్రభుత్వ ఉపాధ్యాయులుగా ఉద్యోగాలు సాధించిన యువకులను గురువారం మండల కేంద్రంలోని ఆయన నివాసంలో సన్మానించారు. మండలంలోని వడూర్ గ్రామానికి చెందిన ఆదుముళ్ల విద్యాసాగర్, బొక్కపెల్లి శివ కుమార్, ద్యావంతు సుమన్‌లను శాలువాతో సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివి ఉద్యోగాలు సాధించడం గొప్ప విషయమని అన్నారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ అంబేకర్ పండరి, సీనియర్ నాయకులు భూషణ్, తదితరులు పాల్గొన్నారు.

కాన్షీరాం ఆశయ సాధనకు కృషి చేయాలి



నివాళులర్పిస్తున్న నాయకులు

ఆదిలాబాద్‌రూరల్: బహుజన రాజ్య నిర్మాత కాన్షీరాం ఆశయ సాధనకు ప్రతిఒక్కరూ పాటుపడాలని ధర్మసమాజ్ జిల్లా అధ్యక్షుడు అగ్గిమల్ల గణేష్ మహరాజ్ పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలో ధర్మ సమాజ్ ఆధ్వర్యంలో గురువారం కాన్షీరాం 18వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కాన్షీరాం కలలుగన్న రాజ్యాన్ని నిర్మిద్దామని, బీసీ, ఎస్సీ, ఎస్టీలు ఏకమై ఆయన ఆశయసాధనకు ఉద్యమించాలన్నారు. తెలంగాణలో ధర్మ సమాజ్ పార్టీ ధర్మ యుద్ధం చేస్తుందని, బహుజన జాతులు ఈ పోరాటంలో కలిసి రావాలని పిలుపునిచ్చారు. అంతకుముందు నవంబర్ 3న హైదారాబాద్‌లో జరిగే డీఎస్పీ కార్యకర్తల మహా సమ్మేళన కరపత్రాలు ఆవిష్కరించారు. కార్యక్రమంలో ధర్మ సమాజ్ నాయకులు అగ్గిమల్ల గంగన్న, నవీన్ కుమార్, సాయి కుమార్, కుమార్, రమెల్లి సతీష్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మాలీ సంఘం జెండా పండుగ



జెండా ఆవిష్కరించి నినాదాలు చేస్తున్న నాయకులు

ఆదిలాబాద్‌రూరల్: మాలీ సంఘం జెండా పండుగ వారోత్సవాలను గురువారం జిల్లా కేంద్రంలోని టీచర్స్ కాలనీలో గల పూలే గెస్ట్‌హౌస్‌లో ఘనంగా నిర్వహించారు. భారతీయ మాలీ మహా సంఘం ఆధ్వర్యంలో జ్యోతిబా పూలే, సావిత్రిబాయి పూలే దంపతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి జెండా ఆవిష్కరించారు. రాష్ట్ర అధ్యక్షుడు సుకుమార్ పేట్కులే మాట్లాడుతూ.. గత 24 సంవత్సరాలుగా మాలీల కోసం అనేక పోరాటాలు చేశామని, ఆ పోరాట ఫలితంగానే గత ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేసి మాలీలకు ఎస్టీ హోదా బిల్లు కేంద్రానికి పంపించడం జరిగిందన్నారు. కేంద్రం వెంటనే స్పందించి ఎస్టీ హోదా బిల్లుకు ఆమోద ముద్ర వేయాలని కోరారు. ఆర్థిక, సామాజిక, రాజకీయ, విద్యా, ఉద్యోగ రంగాల్లో మాలీలు వెనుకబడి ఉన్నారని, ఎస్టీ హోదా కల్పనతోనే మాలీ కులస్తులకు న్యాయం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో నాయకులు సాంబన్న శెండే, విజయ్ గుర్నులే, చంద్రశేఖర్ అంబేకర్, అనిల్ కోట్రంగే, అనిల్ మొహార్లే, శ్రీను ఆచారి, సుభాష్, తదితరులు పాల్గొన్నారు.

రైతులకు ఉపయోగపడే పనులు చేపట్టాలి



మాట్లాడుతున్న ఎంపీడీవో రాజ్‌వీర్

నేరడిగొండ: మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం ద్వారా చేపట్టే పనులు రైతులకు ఉపయోగపడేలా ఉండాలని ఎంపీడీవో రాజ్‌వీర్ అన్నారు. గురువారం మండలంలోని వడూర్‌లో 2025–26 సంవత్సరానికి సంబంధించిన ఉపాధిహామీ గ్రామసభను రైతువేదికలో నిర్వహించారు. గ్రామంలో ఏయే పనులు చేపట్టాలనే విషయాలపై గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు. అడిగిన ప్రతిఒక్కరికీ పని కల్పించాలన్నారు. ఏవైనా ఇబ్బందులు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. సమావేశంలో గ్రామస్తులు గాదె శంకర్, షేక్ ఫయ్యాజ్, ఆయిటి రమేశ్, బుక రాములు, టెక్నికల్ అసిస్టెంట్ రజిత, ఫీల్డ్ అసిస్టెంట్ నర్సయ్య, ఉపాధిహామీ కూలీలు పాల్గొన్నారు.

ఆరోగ్యమే మహా భాగ్యం



అవగాహన కల్పిస్తున్న శ్రీధర్ మెట్‌పెల్లివార్

ఆదిలాబాద్‌టౌన్: ఆరోగ్యమే మహా భాగ్యమని జిల్లా మానసిక ఆరోగ్య కార్యక్రమం అధికారి శ్రీధర్ మెట్‌పెల్లివార్ అన్నారు. ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం డీఎంహెచ్‌వో కార్యాలయంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానసిక ఆరోగ్యాన్ని మించిన సంపద మరొకటి లేదన్నారు. చిన్నపాటి సమస్యలకు భయపడకుండా ధైర్యంగా ఎదుర్కొవాలన్నారు. ప్రతి సమస్యకు పరిష్కారం ఉంటుందని, అనవసర ఆందోళనతో ఆత్మహత్య చేసుకోవద్దన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ సాధన, జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి వైసీ శ్రీనివాస్, కార్యాలయ పర్యవేక్షకులు గోపి, స్టాటిస్టికల్ అధికారి బ్రహ్మానందరెడ్డి, వెంకటరెడ్డి, సైకాలజిస్ట్ శ్రీకాంత్, ప్రోగ్రాం కోఆర్డినేటర్ శ్రీనివాస్, రమణ పాల్గొన్నారు.

దండారీ ఉత్సవాలకు నిధులు కేటాయించాలి



సీఎం రేవంత్‌రెడ్డిని కలిసిన ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు

ఉట్నూర్‌రూరల్: ఖానాపూర్‌నియోజక వర్గంలోని ఆదివాసీ గ్రామాల్లో నిర్వహించే దండారీ ఉత్సవాలకు నిధులు కేటాయించాలని ఎమ్మెల్యే వెడ్మ బొజ్జుపటేల్ కోరారు. గురువారం హైదరాబాద్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి విన్నవించారు. అదే విధంగా బీఎడ్ కళాశాలలో అధ్యాపకుల నియామకం, దండారీ ఉత్సవాలు నిర్వహించే గ్రామాల్లో షెడ్లు, నూతన రాయిసెంటర్ భవనాలు మంజూరు చేయాలన్నారు. పెండింగ్‌లో ఉన్న ఈజీఎస్ తదితర బిల్లులు మంజూరయ్యేలా చూడాలని కోరారు.

కార్యవర్గం ఎన్నిక



ఎన్నికైన సభ్యులు

బజార్‌హత్నూర్: మండల కేంద్రంలోని మున్నూర్‌కాపు సంఘ భవనంలో గురువారం బజార్‌హత్నూ ర్ గ్రామ మున్నూరుకాపు సంఘం కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఎర్నోల్ల నాగభూషన్, ఉపాధ్యక్షుడిగా సూది వినాయక్, వొ ర్ని సంతోష్, ప్రధాన కార్యదర్శిగా చట్ల వినిల్, కోశాధికారిగా వొర్ని వెంకట రమణ, సలహా సభ్యులుగా చట్ల గజ్జయ్య, చిల్కూరి భూమన్న, చట్ల ఉ త్తం, కొత్త శంకర్, అన్వేష్, లక్ష్మణ్, శ్రీనివాస్, శ్రీ కాంత్, నవీన్, అల్లం రాజు, చిన్నయ్య, నర్సయ్య, సాయి, సుభాష్, కిరణ్, నందుకుమార్ ఎన్నికయ్యారు.

'ప్రభుత్వ ఫలాలు అందేలా చూడాలి'



రికార్డులు పరిశీలిస్తున్న డీఎస్‌వో వాజీద్ అలీ

గుడిహత్నూర్: లబ్ధిదారులకు ప్రభుత్వ ఫలాలు అందేలా చూడాలని డీఎస్‌వో వాజీద్ అలీ అన్నారు. గురువారం మండలంలోని సీతాగోంది, కమలాపూర్‌లో అంగన్‌వాడీ, చౌకధరల దుకాణాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వం పంపిణీ చేస్తున్న నిత్యావసర సరుకులు ప్రతీ లబ్ధిదారుడికి అందాలన్నారు. పంపిణీ వివరాలు ఎప్పటికప్పుడు రికార్డు చేయాలన్నారు. పంపిణీలో ఎలాంటి అవకతవకలు జరిగినా శాఖాపర చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆయన వెంట డీటీ ఎన్‌ఫోర్స్‌మెంట్ ప్రేంనివాస్, తదితరులు పాల్గొన్నారు.

గునుగు సేకరణలో బిజీబిజీ

ఉట్నూరురూరల్: బతుకమ్మ తయారీకి గునుగు పువ్వులు ఎంతో అవసరం. మండలంలోని పలు గ్రామాల్లో గురువారం గునుగు పూవ్వు సేకరణలో ప్రజలు నిమగ్నమయ్యారు. ఇంటికి తీసుకువచ్చి కట్టలు కట్టి, అమ్మకానికి సిద్ధం చేశారు.

అంజీలో కంటి వైద్య శిబిరం



కంటి పరీక్షలు చేస్తున్న వైద్యులు

ఇంద్రవెల్లి: ప్రపంచ కంటిచూపు దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం మండలంలోని అంజీ గ్రామంలో ఎల్‌వీ ప్రసాద్ ఐ ఇన్‌స్టిట్యూట్ ఆధ్వర్యంలో కంటి వైద్య శిబిరం నిర్వహించారు. వైద్య శిబిరంలో ఎల్‌వీ ప్రసాద్ ఐ ఇన్‌స్టిట్యూట్ అప్తల్‌మిక్ అసిస్టెంట్ లోఖండే విలాస్, ఉప్పరి శ్యామ్ ఆధ్వర్యంలో 40 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. 25 మందికి కంటిచూపు లోపం ఉన్నట్లు నిర్ధారించి ఎల్‌వీ ప్రసాద్ ఇన్‌స్టిట్యూట్ రెఫర్ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముఖడే ఉత్తం, ఆశ వర్కర్ బేలే లలిత, గారులే దశరాత్, సెల్కే గణేష్, తదితరులు పాల్గొన్నారు.

పంటను దళారులకు అమ్మి మోసపోవద్దు

- ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్



సోయా కొనుగోళ్లు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

బేల: రైతులు సోయా పంటను దళారులకు అమ్మి మోసపోవద్దని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని సబ్ మార్కెట్‌యార్డులో మార్క్‌ఫెడ్, సహకార సంఘాల ఆధ్వర్యంలో సోయా పంట కొనుగోళ్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రైతులు నాణ్యమైన సోయా తీసుకువచ్చి, ప్రభుత్వ మద్దతు ధర పొందాలన్నారు. అనంతరం మార్క్‌ఫెడ్ డీఎం ప్రవీణ్‌రెడ్డి మాట్లాడుతూ.. ఒక ఎకరానికి 6.52 క్వింటాళ్ల చొప్పున, క్వింటాలుకు మద్దతు ధర రూ.4,892తో సోయా కొనుగోళ్లు చేపడుతున్నామన్నారు. తేమశాతం 12కు మించకుండా అరబెట్టి సోయాలను యార్డుకు తీసుకురావాలని సూచించారు. కార్యక్రమంలో జైనథ్ మార్కెట్ కమిటీ చైర్మన్ అల్లూరి అశోక్‌రెడ్డి, వైస్ చైర్మన్ సవాపురే విలాస్, తదితరులు పాల్గొన్నారు.

హామీల అమలులో కాంగ్రెస్ విఫలం

- ఖానాపూర్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్



చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే అనిల్ జాదవ్

తలమడుగు: ప్రజలకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో కల్యాణలక్ష్మి లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ఇచ్చిన హామీలను పక్కదోవ పట్టించేందుకు కొత్త ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. ప్రజలను మోసం చేయకుండా ఇచ్చిన హామీ నెరవేర్చాలని డిమాండ్ చేశారు. కల్యాణలక్ష్మి చెక్కుతో పాటు తులం బంగారం ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ వెంకటేశ్, మెట్టె కిరణ్ కుమార్, శ్రీనివాస్‌రెడ్డి, అభిరామ్‌రెడ్డి, అబ్దుల్లా, కేదరేశ్వర్ రెడ్డి, ఎంపీడీవో శేఖర్, తిరుమల్ గౌడ్, మల్లేష్, పల్లవి, రంజిత్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఆదిలాబాద్‌టౌన్: ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మాజీ ఎమ్మెల్యే జోగు రామన్న అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని బీఆర్‌ఎస్ కార్యాలయంలో కార్యకర్తల అభిప్రాయ సేకరణలో భాగంగా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత రైతు రుణమాఫీ, రైతు భరోసా చేయకుండా బూటకపు మాటలు చెబుతూ రైతులను మోసగిస్తుందన్నారు. అత్తా కోడళ్లకు రూ.2500 ఇస్తామని చెప్పిన హామీ ఏమైందని ప్రశ్నించారు. ఎన్నికల ముందు అమలుకాని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత పూర్తిగా విస్మరించిందని విమర్శించారు. సమావేశంలో బీఆర్‌ఎస్ నాయకులు రోకండ్ల రమేశ్, రమేశ్‌రెడ్డి, మెట్టు ప్రహ్లాద్, లింగారెడ్డి, పరమేశ్వర్, విజయ్, ఊశన్న, దేవన్న, గోపాల్, గంగయ్య, సుదర్శన్, మల్లేష్, సతీష్, విజ్జగిరి నారాయణ పాల్గొన్నారు.

ఆర్టీసీ కార్గో సేవలు ప్రారంభం



కార్గో సేవలు ప్రారంభిస్తున్న పాల్

గుడిహత్నూర్: మండల కేంద్రంలోని ఆర్టీసీ కార్గో సేవలనుటాదిలాబాద్, నిజామాబాద్ కార్గో మేనేజర్ బి.పాల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వినియోగదారులకు మరింత వేగంగా భద్రంగా సరుకులు రవాణా చేసేందుకు కార్గో విభాగం అన్ని చర్యలు తీసుకుంటుందన్నారు. గృహ, వ్యాపార అభివృద్ధికి ప్రజలు కార్గో సేవలను వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో కంట్రోలర్ భాగ్యలక్ష్మి, కార్గో మార్కెటింగ్ సేల్స్ టీం సభ్యులు సాయన్న, అబ్దుల్ అన్సర్, నాగుల సతీష్ పాల్గొన్నారు.

వంతెన లేక తప్పని తిప్పలు



వాగు దాటుతున్న గ్రామస్తులు

ఉట్నూర్‌రూరల్: ప్రమాదమని తెలిసినా.. చేసేది ఏమీ లేక మండలంలోని పలు గ్రామాల ప్రజలు ప్రమాదకరంగా వాగు దాటుతున్నారు. రాజులగూడ గ్రామానికి చెందిన ప్రజలు అవసరం నిమిత్తం, గర్భిణులు వైద్య పరీక్షల కోసం గురువారం హస్నాపూర్‌కు వచ్చారు. ఒక్కసారిగా మండలంలో వర్షం పడింది. రాజులగూడ గ్రామానికి తిరిగి వెళ్లే దారిలో వాగు పొంగి ప్రవహించడంతో తప్పని పరిస్థితుల్లో వాగు దాటారు. వైద్య పరీక్షల కోసం వచ్చిన గర్భిణులు రెండు గంటల పాటు వాగు వద్ద వేచి ఉండి వాగు ఉధృతి తగ్గాక ఇంటికి చేరుకున్నారు.

బతుకమ్మ సంబురాలు



చింతలసాంగ్వీలో బతుకమ్మ సంబురాల్లో మహిళలు

బజార్‌హత్నూర్: మండలంలోని చింతలసాంగ్వీ, మాడగూడ, భూతాయి, జాతర్ల, గిర్నూర్ గ్రామాల్లో బతుకమ్మ సంబురాలను మహిళలు ఘనంగా జరుపుకున్నారు. తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చించి, గౌరమ్మకు పూజలు చేసి ఆడిపాడారు. అనంతరం బతుకమ్మలను సమీపంలోని వాగులు, కుంటల్లో నిమజ్జనం చేశారు.